# మానవత్వం

-నెల్లుట్ల దేవానందరావు

"డాక్టర్" అన్న సన్నని పిలుపుకు కారు తలుపు తీస్తున్న వాడల్లా వెనక్కి తిరిగి చూశాడు శేఖర్. ఒక్కక్షణం కన్నార్పకుండా ఆవైపే చూసాడు పరిసరాలను మర్చి

"నా బిడ్డను రక్షించండి డాక్టర్ మీ ఋణం తీర్చుకుంటాను. ప్లీజ్ తొందరపడండి" అంటూ దీనంగా అతని కళ్ళలోకి చూసింది సుశీల. వెంటనే కారు తలుపును వదిలి, వెనక్కి తిరిగి కన్సల్టింగ్ రూమ్‌లోకి వెళ్ళాడు. వెనకాలే సుశీల అతన్ని అనుసరించింది.

శేఖర్ మనసంతా అదోవిధంగా అయిపోయింది. అతనేదో ఆలోచిస్తున్నాడు. ఆమె ఆగదిలోకి వచ్చినా, అతను గమనించలేదు. టేబిల్ మీది సిగరేట్ టిన్‌లోనుండి సిగరెట్ తీసుకొని వెలిగించాడు. ఏదో ఆలోచిస్తూ సిగరెట్ పొగ విడుస్తున్నాడు శేఖర్.

వస్తున్న కన్నీళ్ళను బలవంతంగా ఆపుకుంటూ, చీర కొంగుతో కళ్ళు తుడుచుకుంటుంది సుశీల. అతన్ని పలకరిద్దామనుకుంటోంది, కాని ఏదో తెలియని సంశయంతో పలకరించలేకపోతోంది తనబిడ్డ పరిస్థితి ఎలావుందోనని ఒకవైపు ఆరాటం, మరోవైపు డాక్టర్ ప్రవర్తనకు చిరాకు, విసుగు, కోపం కల్గుతున్నవి చివరకు గొంతు ఎలాగో పెగుల్చుకొని "డాక్టర్" అంటూ మళ్ళీ పిలిచింది సుశీల,

ఉలిక్కిపడి ఆమె కళ్ళలోకి సూటిగా చూచాడు డాక్టర్. అయినా ఆమె బెదరక, అతని కళ్ళలోకి చూస్తూ "నా బిడ్డ గర్భవతి. నెలలు నిండాయి. కాన్పు కావడానికి ఎంతో ఆలస్యంకాదు కాని ఏదో తెలియని బాధపడ్తోంది. చూడలేక దగ్గర్లోనున్న మీవద్దకు వచ్చాను. ప్లీజ్ నా బిడ్డను కాపాడండి" అంది ఏడుస్తూ.

"మీరు ఏడవకండి. నేను చూడలేకపోతున్నాను. పదండి" అంటూ, బ్యాగ్ చేతిలోకి తీసుకున్నాడు శేఖర్ సిగరెట్ పీక ఆష్ట్రేలో పడవేస్తూ.

కారువైపు నడుస్తున్న శేఖర్‌ను చూసి "దగ్గరే కారు అవసరం లేదు" అంది సుశీల.

"ఫరవాలేదు. త్వరగా వెళ్తాం రండి" అంటూ కారు తలుపుతీశాడు శేఖర్. విధిలేక అతన్ని అనుసరించింది ఆమె సూచనలవల్ల త్వరగానే ఇల్లు చేరుకున్నారు.

చాలా పెద్ద ఇల్లు. కారు పోర్టికోలో వదిలి లోపలికి నడిచారు. త్వరత్వరగా, ఒకరకంగా సుశీల పరుగెత్తుతుందేమో. డాక్టర్ ఆమెను అనుసరిస్తునే చుట్టుప్రక్కల పరిశీలించాడు పరిసరాలు గమనించిన శేఖర్ అది మర్యాదస్తులు ఉండే చోటు కాదని తెలుసుకున్నాడు. వ్యభిచారగృహాల్లో ఉన్నట్లు గోడలకంతా ఖరీదైన పెయింట్స్‌తో, పెద్దపెద్దపటాలు అర్ధ నగ్నదృశ్యాల్లో ఉన్నాయి. ఏదో ఆలోచిస్తూ ఆమె వెనకాలే మేడమెట్లెక్కి ఒక గదిలోకి అడుగుబెట్టాడు శేఖర్.

"ఈమె పేషంట్. ప్లీజ్ దాన్ని ఎలాగైన కాపాడండి డాక్టర్ మీకెంతకావలసినా ఇస్తాను డాక్టర్" అంటూ ఆమె కన్నీళ్ళతో అర్థిస్తోంది.

మౌనంగా ఆమెను సమీపించాడు. పరీక్షచేయుటానికి ముందుకు వంగి, నుదుటిపై చేయివేశాడు. ఆమె కదల్లేదు కనీసం కళ్ళుకూడ తెరవలేదు ఆమెకి స్పృహలేదని గ్రహించాడు శేఖర్.

ఆమెశరీరంపై నున్న బెడ్‌షీట్ కొద్దిగాలాగాడు ఉలిక్కిపడ్డాడు శేఖర్. వెనక్కితిరిగి సుశీల కళ్ళలోకి చూసాడు అప్పుడే ఆమె కూడ అదృశ్యాన్ని చూచింది 'కాబోలు "వన్ మినిట్" అంటూ ప్రక్కనేవున్న టవల్‌తో ఆమె వక్షస్థలం కప్పింది. డాక్టర్ పరీక్ష చేశాడు ఆమెను.

'ఈ ఇంట్లో మీరిద్దరే ఉంటున్నారా?' అంటూ ప్రశ్నించాడు డాక్టర్ శేఖర్. అవునంటు తలవూపింది సుశీల ఏడుస్తూ.

ఇదిగో చూడండి మీరేడవకండి మీబిడ్డకొచ్చిన ఆపదేమి లేదు, ప్రమాదంలేదు. నేను ఆమెను రక్షిస్తాను, కాని ఒకషరతు అంటూ ఆగిపోయాడు శేఖర్,

(తరువాయి 19వ పుటలో)

## మానవత్వం

[9వ పుటనుండి]

"రక్షిస్తాను" అన్న మాటవిన్న సుశీల ఆనందంతో ఉక్కిరిబిక్కిరి అయింది సంతోషంతో ఆమె మొఖం విప్పారింది, కన్నీళ్ళు ఆమె చెక్కిళ్ళపై ధారగా మెరుస్తున్నాయి, వాటిని అలాగే చూస్తూ ఉండిపోయాడు శేఖర్, తననే తదేకంగా చూస్తున్న శేఖర్ని చూసి ఉలిక్కి పడింది సుశీల.

ఆమె ఉలిక్కిపడడంతో, అతను ఉలిక్కిపడి, సర్దుకొని 'మీ పేరు' అంటూ ప్రశ్నించాడు.

"సుశీల" అంది

'గుడ్ నేమ్' అంటూ కామెంట్ చేసాడు సుశీల సిగ్గుపడి తలవంచుకుంది, హఠాత్తుగా డాక్టర్ వైపు చూసి 'మా దాన్ని హాస్పిటల్ కు తీసుకు వెళ్దామా' అంది

'మరి నా షరతుకు అంగీకరిస్తారా' అంటూ అడిగాడు శేఖర్

అంతవరకు ఆవిషయాన్ని పట్టించుకోని సుశీల ఆశ్చర్యంగా 'ఏమిటి మీ షరతు' అని ప్రశ్నించింది,

'ఐ వాంట్ యు' అన్నాడు త్వర త్వరగా

డాక్టర్ అంటూ అరిచింది సుశీల

నెమ్మదిగా అటుతిరిగి సిగరెట్ వెలిగించుకుంటున్న శేఖర్ని విచిత్రంగా చూసింది సుశీల

శేఖర్!...నీవు నాకన్నా చాలా చిన్న వాడవు, నాపట్ల నీకోరిక చాలా విచిత్రంగావుంది, నీకోరిక సమంజసంకాదు, నీవుద్దేశ్యం మార్చుకో, అంది కొద్దిసేపటికి తేరుకొని.

గిరుక్కున వెనక్కి తిరిగాడు శేఖర్, అతనికళ్ళలో ఎర్రజీరలు స్పష్టంగా కన్పిస్తున్నవి, అతనికళ్ళకు కామంపొరలు క్రమ్మింది.

చూడు సుశీలా! నిన్ను చూసిన మొదటిక్షణంలోనే నేను నీపట్లఆకర్షితుణ్ణి అయినాను, నీలో ఏదో తెలియని ఆకర్షణకు నేనాకర్షపడ్డాను ఒకవిధంగా నీవే నన్ను లోబరుచుకున్నావు, నీవేం పతివ్రతవు కావు అంటూ సిగరెటు దమ్ముపీల్చటానికి సాగాడు

నిజమే శేఖర్...నేను పతివ్రతనుకాను, కాని నీలాంటి మానవత్వంలేని మనిషిని మాత్రంకాను, మనసున్న మనిషినినేను, నన్ను పతివ్రతగా బ్రతకకుండా చేసింది ఈలోకమే, చదువుకున్నదాన్ని, పెద్దింటి ఆడపడుచను, కోరి ఈ నరకంలోకి దిగలేను, అంతటి కుసంస్కారిని కాను, నాలోకూడా వివేకం, విచక్షణాజ్ఞానం ఉన్నవి, ఒకసారిచేసిన పొరపాటునే ఆధారంగా చేసుకొని జీవించమని భగవంతుడు నా నుదుటున వ్రాశాడు, సరే అదంతా ఒక పెద్దకథ, అంది బిగ్గరగా ఏడుస్తూ

వెంటనే తిరిగి, శేఖర్...సరే నీవు కోరినట్లే నీకోరిక తీరుస్తాను కాని బిడ్డను ముందుబ్రతికించు, ఆ తర్వాత నీఇష్టం, అంది వస్తున్న దుఃఖాన్ని ఆపుకుంటూ

నో! ఇప్పుడు నీబిడ్డకొచ్చిన ప్రమాదమేమీలేదు, మరో రెండు, మూడు గంటలవరకు ఏఆపదాలేదు నన్ను మోసపుచ్చాలని ప్రయత్నించకు అన్నాడు కఠినంగా,

"శేఖర్, నేను బ్రతుకుతున్న ఈ పాపపుబ్రతుకుకు ఇంతకన్న పెద్దశిక్ష ఆదేవుడికి తోచలేదేమో" అంది వెక్కిరిస్తూ సుశీల

శేఖర్ సిగరెట్ ఆర్పి తన బ్యాగ్ సర్దుకోసాగాడు అతను బ్యాగ్ సర్దుకోవటం చూసి సుశీల తన బాధను మింగుకొని,

"భగవంతుడా!......ఏ స్త్రీకి కూడ ఇలాంటి విషమపరిస్థితి ఏర్పడకూడదు ఒకవైపు కన్న బిడ్డప్రాణపాయ స్థితిలోవుంటే, దాన్ని బ్రతికించడానికి ఫీజుగా తనతో గడుపమంటున్నాడు ఈడాక్టర్, ఓరిదేవుడా! నాకెందుకు ఈశిక్షవిధించావు"

శేఖర్ ... ప్లీజ్ నా మాట నమ్ము నాచేలే ఇలాంటిపరిస్థితిలో అంటే ప్రాణాపాయస్థితిలో ఉంటే, కనీసం నీ భార్యతోనైన సుఖంగా గడపగలవా? చెప్పు డాక్టర్ చెప్పు అని ప్రశ్నించింది

శేఖర్ మౌనంగా బ్యాగ్ చేతిలోనికి తీసుకున్నాడు మొదలు నరికినచెట్టులా సుశీల శేఖర్ కాళ్ళపై బడింది శేఖర్... నా బిడ్డ గిలగిలా కొట్టుకుంటూవుంటే నేనెలా నీతో కులుకగలను ఆలోచించు శేఖర్ నా బాధను అర్థంచేసుకో. నాకున్నది, నాఅన్నది. అదొక్కటే డాక్టర్ దాన్ని బ్రతికించు డాక్టర్ బ్రతికించు అంటూ అతని కాళ్ళకేసి తనతలను బాదుకుంటోంది సుశీల.

అయినా శేఖర్ లో చలనంలేదు. రాయిలా అలానే నిల్చుండిపోయాడు. అతనికంతా అయోమయంగా వుంది జీవితంలో ఎప్పుడూ ఇలాంటి పరిస్థితిలో ఇరుక్కుపోలేదు. ఇలాంటిసంఘటనను ఎదుర్కోలేదు కాని ఎందుకో తనన్న మాటను వెనక్కి తీసుకోవడానికి ఏదో తెలియని అభిమానం, ఆత్మగౌరవంఅడ్డువస్తున్నది

తన ప్రవర్తన అమానుషంగా వుందనిపిస్తోంది ఒకవైపు ప్రమాదంలోనున్న పేషంట్, అవిడతల్లిని

[తరువాయి21వ పుటలో]

[19వ పుట నుండి]

తనుకోరటం, ఎవరూ సహించలేరు ఈ దౌర్జన్యం. మరి...మరి... ఈ ఆడదాన్ని గూర్చి తానూహించలేకపోతున్నాడే......!

హఠాత్తుగా సుశీల అతని కాళ్ళపై నుండి లేచి, అతనిచేయి పట్టుకుంది. రా... నీ కోరిక తీర్చుకో అని అంటూ అతన్ని ప్రక్కగదిలోకి తీసుకుపోయింది. ఒక విధంగా అతన్ని లాక్కుపోయిందనవచ్చును.

గదిలోనుండి ఇవతలికి వచ్చిన శేఖర్ కళ్ళలో ఏదో తృప్తి, గర్వం కనిపిస్తున్నవి. గబ గబ ముందుకు వచ్చి, మంచంపై పడుకున్న పేషంట్ చేతినాడి చూడటానికని, తన చేతిలోనికి తీసుకున్నాడు ఆమె నాడి అతనికి అందటంలేదు స్టెతో స్కోప్ పెట్టి గుండెలనుతడిమాడు. తనగుండెలశబ్దమేవినిపిస్తుందికాని, ఆమె గుండెల్లో ఎలాంటి శబ్దం, చలనం కన్పించనూలేదు. విన్పించనూలేదు.

అప్రయత్నంగా అతనికళ్ళలో నుండి కన్నీళ్లురాసాగాయి. జీవితంలో ఇంతవరకు ఎన్నడు కన్నీళ్లనివృధా చేయని శేఖర్ ఈనాడు కన్నీరు కారుస్తున్నాడు

తనజీవితంలో మొట్టమొదటిసారిగా, తొలిసారిగా ఈరోజు పతనంకాబడ్డాడు శేఖర్. దానికి కారణం? సుశీల అందం కాదు ... అందమనే వస్తువు ఆతడావ అతనికి అందమంటే అసహ్యమన్పించింది అందమైన వస్తువును తమపరం కావలసి కోరుకుంటారు ఎవరైనా కాని ఆ అందమైన వస్తువు వెనక ఇంతటిహింసవుండంటే ఆ వస్తువును స్వంత పరుచుకోవాలని పించదు ఎవరికి. కాని......తనకో?

హఠాత్తుగా తలపైకెత్తాడు శేఖర్ ఎంరుగా నవ్వుతూ కన్పించింది సుశీల అనవ్వులో అతనూహించలేనన్ని భావాలు ఇపుడు అతనికి ఆమేముఖంలో ఎలాంటిఅందమూ కన్పించటంలేదు పోగా, అతనికి ఆమేనుచూస్తె భయమేస్తుంది ఇపుడు అతనూహిస్తుంది ఆమె అందాన్ని గూర్చికాదు ఆమెనవ్వు లోని బాధనుకొంతవరకైన అర్థం చేసుకోవటానికి ఎంతోప్రయత్నం చేస్తున్నాడు శేఖర్. ఆనవ్వు అతని గుండెల్లో మానినగాయాన్ని రేపింది ఆబాధతో తల్లడిల్లి పోయాడు.

"ఏడుస్తున్నావా డాక్టర్? ఎందుకు నకోసం వినియోగించిన కాలాన్ని రోగికోసం ఎందుకు వినియోగించలేక పోతినా? అని విచారిస్తున్నావా? ప్రశ్నించి ది అపుకుంటున్నాఆగని కన్నీళ్ళని చేత్తో తుడుచుకుంటూ.

గురిచూచి వదిలిన బాణంలా ఆమాట స్తరున ఆతని గుండెల్ని తొలిచింది. తనబాధను అర్థంచేసుకోవటంలేదే అన్న తన బాధతో కొద్దిగా కళ్ళెత్తిఆమెను పరికించాడు. అతనికళ్ళ కామె "పసుపు కుంకుమలు పోగొట్టు కొన్నిదని అప్పుడే తెలిసికొన్న పతివ్రత"లా కన్పించింది.

డాకర్ నిన్నె భగవంతుడు ఎలా మనిషిగా పుట్టించాడు. ఏమాత్రం మానవత్వ లని నీవు పశువుగా పుట్టాల్సింది "అంది కోపంగా చత్కారంచేస్తూ.

తానుచేసిన పొరపాటును భగవంతుడు దానికి చిన్నశిక్ష వేశాడు డాక్టర్! ఒక్కవిషయం. నీవీఉద్యోగం మానేయ్. వేరే ఉద్యోగం దొరక్కపోతే అడుక్కుతిను. కాని ఈ ఉద్యోగంమాత్రం చేయకు. నీవుదేనకి అనర్హుడవు మరోవిషయం జీవితంలో ఇంకెప్పుడు నాకు మొహం చూపించకు భిక్షగాడివైన ఈ ఇంటి పరిసరాలకు అడుక్కోవడానికిరాకు వెళ్ళు... నీవు నా ముందుంటే నిన్నేచేస్తానో నాకే తెలియదు "అంటూ ఎంతో ఉద్రేకంతో అరిచి, గుండెను చేతులతో బాదుకుంటూ, ప్రక్కగదిలోకి పరిగెత్తింది

"అవును తాను మొదటిసారిగా ఈనాడు పతనం కాబడ్డాడు ఇంకా తానెంతకాలం ఈ ధోగతికి దిగజారతాడో ఇలా ఇంకెన్ని హత్యలు చేస్తానో వద్దు తనకీఉద్యోగం వద్దు బిచ్చగాడిగానైనా బ్రతుకుతాను. కాని. ఇలా హంతకుడిగా మాత్రం బ్రతికించకు భగవంతుడా! అంటూ వేడుకుంటున్న శేఖర్ కు సుశీల ఏడుపు విన్పించింది.

ఆమె ఏడ్పు వింటున్న శేఖర్ కు ఆమెగుండెలు బ్రద్దలు అవుతాయేమో అన్పించింది. ఆమెనలా ఏడవనీయకూడదని అనుకున్నాడు, కాని ఆమెకు తనమొహం చూపడానికి ఆమెను ఓదార్చడానికి అతనకిధైర్యం చాల్లేదు—

మానవత్వంలేని మనిషికి కూడ బాధ వుంటుందా? అని అనుకుంటూ, ఏదో తెలియనిబాధగా భారంగా కదిలి వెళ్ళిపోయాడు, ×

